# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 11-11-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-11-11 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-11-12 | 2022-11-13 | 2022-11-14 | 2022-11-15 | 2022-11-16 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 50.0 | 100.0 | 15.0 | 4.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 28.6 | 28.2 | 28.0 | 29.6 | 29.9 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 21.6 | 20.8 | 20.6 | 19.6 | 19.8 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 88 | 92 | 86 | 75 | 77 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 80 | 84 | 85 | 70 | 70 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 10.0 | 10.0 | 8.0 | 8.0 | 6.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 50 | 60 | 80 | 70 | 70 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 8 | 8 | 4 | 2 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ ఒక మోస్తరు నుంచి భారి వర్షం కురిసే అవకాశం వున్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 28-30 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 19-21 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

వర్షసూచన ఉన్నందున పక్వ దశలో వున్న పంటల కోత చేపట్టి, కళ్లాలలో ఆరబెట్టిన పంటలను భద్రపరచుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వరుసగా వర్షసూచన ఉన్నందున వరి నారుమడులలో నిలిచిన నీటిని తీసివేసి సెంటుకు అర కేజీ యూరియా చొప్పున వెదజల్లుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • వర్షసూచన ఉన్నందున వేరుశనగ కోత చేపడుతున్న రైతులు జాగ్రత్త వహించి కాయలలో తేమ ఉండవలసిన మోతాదు కంటే అధికంగా ఉన్నచో అఫ్లోటాక్సిన్ ఏర్పడి దానితో పాటు నిల్వలో కాయ తొలుచు పురుగు కూడా అధికంగా ఆశించే అవకాశం ఉన్నందున కాయలను బాగా తేమంతా పోయే వరకు ఆరబెట్టి, తేమ శాతం 9 ఉండేలా చూసి పాలిథిన్ లైనింగ్ వున్న కొత్త గోతాలలో నిల్వ చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం జిల్లాలో నారుమడులు పోసుకుంటున్న రైతులు స్వల్పకాలిక రకాలైన ఎన్.ఎల్.ఆర్-34449, ఎమ్.టి.యు-1010 వంటి రకాలను ఎన్నుకొని ఎకరాకు 25-30 కేజీల విత్తనం చొప్పున విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. • గత వారం వర్షాలు కురిసిన ప్రాంతాలలో వరి నారు మడులు మరియు ప్రధాన పొలాల్లో నిలిచిన నీటిని పొలం నుంచి వెలుపలికి పంపి 20 రోజుల వయసున్న నారు మడులలో సెంటు నారు మడికి అర కేజీ యూరియా చొప్పున వెధజల్లుకోవాలి. |
| కంది | • ప్రస్తుతం కంది మరియు ఇతర అపరాలలో మొగ్గ దశ మొదలయ్యే అవకాశం ఉన్నందున మారుకా మచ్చల పురుగు, శనగ పచ్చ పురుగు మరియు ఇతర కాయ తొలుచు పురుగులు ఆశించకుండా గ్రుడ్డు దశలోనే వేప నూనె 5 మి.లీ. + 1 గ్రా. సబ్బు పొడి (లేక) 5 శాతం వేప గింజల కషాయం (5% NSKE) (లేక) క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. + డి.డి.వి.పి. 1 మి.లీ./లీ. నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. |
| మైజ్ | • రబీ మొక్క జొన్న విత్తుకోనేందుకు అనువైన సమయం. విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. విత్తిన 24-48 గం.లలో నేలలో తేమ ఉండగానే అట్రజిన్ కలుపు మందు తేలిక నేలలలో ఎకరాకు 800 గ్రా. లేక బరువు నేలల్లో 1200 గ్రా. / 200 లీ. నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి. |

**ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:**

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| ఫీల్డ్ బీన్ | • ప్రస్తుత వాతావరణం చిక్కుడు జాతి పంటలలో పేను బంక ఆశించడానికి అనుకూలం. నివారణగా డైమీథోయేట్ 2 మి.లీ. (లేక) అసిఫేట్ 1.5 గ్రా./ లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |